TELUGU NEWS INTERNATIONAL
అంతర్జాతీయ తెలుగు వార్తా వేదిక
WWW.TNILIVE.COM

# ప్రవాసాంధ్రుల ప్రియనేస్తం—తానా మాజీ అధ్యక్షులు డా.తోటకూర ప్రసాద్-TNI ప్రత్యేకం

తోటి వారికి సహాయం చేయడం సామాజిక బాధ్యత గా భావించే డా. తోటకూర ప్రసాద్ అమెరికాలో ఉన్న ప్రవాసాంధ్రులకు ఆప్తమిత్రులు వంటి వారు. ప్రవాసాంధ్రులకు ఏ కష్టం వచ్చిన ఆయన నేను ఉన్నానంటూ వారికి స్నేహ హస్తం అందిస్తున్నారు. అమెరికాలోని డాలస్ నగరంలో నివసిస్తున్న డా.తోటకూర ప్రసాద్ వివాద రహితుడిగా పేరు పొందారు. అమెరికాలో పలు ఉన్నత పదవులను నిర్వహించినప్పటికీ నిరాడంబరంగా జీవిస్తున్న డా.తోటకూర జీవితం అందరికి ఆదర్శం. ఆయనకు సంబంధించిన పూర్తి కధనాన్ని ఇక్కడ అందిస్తున్నాము. తన సామాజిక సేవలో రజతోత్సవం గడిపినా విసుగు, విరామం లేకుండా వివిధ వ్యక్తులతో, సంస్థలతో పటిష్టమైన బంధాన్ని, అనుబంధాన్ని పెన వేసుకుని సాగుతున్న సేవా స్ఫూర్తి డా.ప్రసాద్ తోటకూర. అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రం లో ఉన్న డాలస్ లోని 'ఏక్ నజర్ డాట్ కామ్' అనే సంస్థ కు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గా తన విధ్యుక్త ధర్మాన్ని నిర్వహిస్తూనే.. ఇతరులకు ఏ అవసరం ఉన్నా అప్పటికప్పుడు స్నేహ హస్తం అందించే వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. మోబిలాయిల్ కార్పోరేషన్ లో మార్కెటింగ్ మేనేజర్ గా పనిచేసిన ప్రసాద్ కు కార్పోరేట్ రంగంలోను అనుభవం ఉంది. విజయవాడ సమీపంలోని గన్నవరంలో జన్మించిన డా.ప్రసాద్ ఉన్నత స్థితి లోకి చేరుకోవడానికి ఆయన చేసిన సేవా కార్యక్రమాలే కారణం. డా.ప్రసాద్ తండ్రి తోటకూర అప్పరాయ వర్మ హిందీ పండితుడుగా పదవి విరమణ చేశారు. ఆయన తల్లి శాంతా దేవి. ఆయన శ్రీమతి స్వరూప రాణి. డా.ప్రసాద్ పిల్లలు డా.సుధీర్, ప్రశాంతి లు తండ్రి కి తగ్గ తనయులుగా పేరు తెచ్చుకున్నారు. ప్రసాద్ పిల్లలిద్దరూ వైద్య రంగంలోనే స్థిర పడ్డారు. సంక్లిష్టమైన ఇమ్మిగ్రేషన్ సమస్యల పరిష్కారం, కుటుంబ పరంగా తెలుగు వాళ్ళు ఎదుర్కుంటున్న ఇబ్బందులు, ఆపత్సమయాల్లో అంకిత భావంతో నిజాయితిగా సాయం చేసే ప్రసాద్ ఆలంబన అమెరికా లోని మన వారికీ కొండంత అండ, సమస్యల చీకట్లను పటా పంచలు చేసే ఈ ప్రయత్నం ఒక్క తెలుగు వారికే కాదు… అమెరికా లో ఉంటున్న భారతియులందరి పట్ల విస్తరించింది. ప్రపంచ మానవాళికే శాంతి, అహింసల బాటను చూపిన మన జాతిపిత మహాత్మా గాంధీ స్మారక చిహ్నాన్ని (మహాత్మాగాంధీ మెమోరియల్ ప్లాజా) అమెరికా దేశంలో కెల్లా పెద్దదిగాను, విశిష్టంగాను డాలస్ లో నిర్మించడం కోసం ప్రసాద్ అనేక సంవత్సరాల అవిరళ కృషి, సహనం, సామర్ధ్యం, ఆత్మ స్థైర్యం, నలుగురిని కలుపుకుపోయే ఆయన నాయకత్వం అందరికి ఆదర్శప్రాయం. స్పష్టంగా, సూటిగా, నిజాయితిగా, మాట్లాడడం, స్వతంత్రంగా ఆలోచించడం, స్నేహ హస్తాన్ని అందించే స్వభావం కలిగిన డా.ప్రసాద్ తోటకూర అమెరికాలో తిరుగులేని నాయకుడుగా అందరి అభిమానాన్ని చూరగొంటున్నారు. సగటు భారతీయ విద్యార్ధుల ఉన్నత విద్యావకాశాల స్వర్గం అమెరికా. తల్లితండ్రుల, ఉపాధ్యాయుల ప్రోత్సాహం, యువత లో ఎదగాలన్న కాంక్ష భారతీయుల ముఖ్యంగా తెలుగు విద్యార్ధుల సంఖ్య అమెరికాలో భారీగా పెరగడానికి కారణమవుతున్నది. ఎఫ్–1 విద్యార్ధి వీసాకు సంబంధించిన మార్గ దర్శకాల్ని ఒక దార్మనిక దృక్పథంతో ఆలోచించి "అమెరికా లో ఉన్నత విద్యాభ్యాసం –f-1 స్టూడెంట్ వీసా కొరకు మార్గ దర్శకాలు" అనే డాక్యుమెంట్ ను రూపొందించడం ద్వారా విద్యార్ధుల్లో అవగాహన పెంచారు. జన్మనిచ్చిన, విలువైన విద్యను నేర్పిన, ఘనమైన సంస్కృతిని అందించిన అటు భారతదేశానికి – జీవనోపాధికి, విజ్ఞాన విస్తరణకు, అంతర్జాతీయ అవగాహనకు దోహదం చేస్తున్న ఇటు అమెరికాకు – అర్ధవంతమైన వారధి నిర్వహించాలంటే మనమంతా అమెరికా జన జీవన స్రవంతి లో మమేకమై సాగాలన్నదే తమ ఆశయంగా చెబుతుంటారు డా.ప్రసాద్. ఎప్పటికప్పుడు అమెరికాలో వస్తున్న సామాజిక, రాజకీయ పరిణామాల్ని క్షుణ్ణంగా పరిశీలించాలి. అవసరమైన మేరకు తగిన రీతిలో స్పందించాలి. మనదైన వ్యక్తిత్వాన్ని కాపాడుకుంటూనే ఎదుటి వారి విశ్వాసాన్ని చూరగొనాలి అని అంటారు ప్రసాద్.



★★★ పురస్కారాలు మరియు సత్కారాలు:

* "పౌర సన్మానం" పుదుచ్చేరి ముఖ్యమంత్రి గౌరవనీయులైన శ్రీ నారాయణ స్వామి గారి చేతుల మీదుగా. 15వ వార్షిక యానాం ప్రజా ఉత్సవం, యానాం, పుదుచ్చేరి (2017).
* "ప్రత్యేక ప్రశంస మరియు సన్మానం". ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి గౌరవనీయులైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నుండి శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం, తిరుపతి, ఆంధ్రప్రదేశ్ వారికి పది లక్షల రూపాయల విలువైన నిలువెత్తు మహాత్మాగాంధీ కంచు విగ్రహాన్ని బహుకరించినందుకు గాను (2017)
* "మహాత్మాగాంధీ సేవా మెడల్", గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంస్థ. వాషింగ్టన్ డి.సి.(2014)
* "మెల్విన్ జోన్స్ ఫెలో అవార్డు", లయన్స్‌క్లబ్ ఇంటర్ నేషనల్ ఫౌండేషన్, డాలస్, టెక్సాస్ (2014)
* "గౌరవ డాక్టరేట్ డిగ్రీ" గీతం విశ్వ విద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ (2013)
* "అక్కినేని లైఫ్ టైం స్వర్ణ కంకణం అవార్డు", డా.అక్కినేని నాగేశ్వరరావు గారి చేతుల మీదుగా, వంశి ఇంటర్ నేషనల్ , హైదరాబాద్ (2013)
* "ఉత్తమ కమ్యూనిటి సర్వీస్ అవార్డు", గౌరవనీయులైన సౌత్ కెరొలిన స్టేట్ గవర్నర్ నిక్కి హేలీ నుండి, డాలస్, టెక్సాస్ (2011)
* "భారత్ గౌరవ్ అవార్డు", ఐ.ఐ.ఎఫ్.ఎస్., న్యూ డిల్లి (2010)
* "ఉత్తమ కమ్యూనిటి సర్వీస్ అవార్డు", ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్, యూఎస్ ఏ (2008)
* "అంతర్జాతీయ కమ్యూనిటి సర్వీస్ అవార్డు", ఐటిఎల్ సిఎ, హైదరాబాద్ (2007)
* "సేవానిధి అవార్డు", డా.సి. నారాయణ రెడ్డి గారి చేతుల మీదుగా, వంశి ఇంటర్ నేషనల్, హైదరాబాద్ (2008)
* "ఉగాది పురస్కారం", ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం (టాంటెక్స్), డాలస్, టెక్సాస్ (2004)
* ""ఉత్తమ ఎన్నారై అవార్డు", డిల్లి తెలుగు ఆకాడమి, న్యూ డిల్లి (2002)
* "అత్యుత్తమ కమ్యూనిటి సర్వీస్ అవార్డు", గౌరవనీయులైన టెక్సాస్ రాష్ట్ర గవర్నర్ రిక్ పెర్రీ నుండి, గ్రేటర్ డాలస్ ఏషియన్ అమెరికన్ చాంబర్ ఆఫ్ కామర్స్ (జిడిఏఏసిసి) (2001)
* "ప్రత్యేక ప్రశంస అవార్డు", కేర్ ఇంటర్ నేషనల్, యూ ఎస్ఏ(2001)

* “ఉత్తమ కమ్యూనిటి సర్వీస్ అవార్డు”, ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) (2001)

**★★★ డా.ప్రసాద్ తోటకూర గారి నాయకత్వంలో సాధించిన విజయాలు – సేవలు:**

చైర్మెన్, మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ (2013 నుండి) :

* ప్రస్తుతం ప్రసాద్ నాయకత్వంలో కొనసాగుతున్న సంస్థ ఇది. అమెరికా లోనే అత్యంత విశిష్టమూ, విశాలమూ, ప్రత్యేకమూ అయిన గాంధీ స్మారక నిర్మాణమిది.

అధ్యక్షులు, ఇండియన్ అమెరికన్ ఫ్రెండ్ షిప్ కౌన్సిల్ (2016 నుండి):

* అమెరికా రాజకీయవేత్తలు, రాజనీతిజ్ఞులు, విధాన నిర్ణేతలతో సన్నిహిత సంబంధాలు నెరపుతూ గత 25 సం.ల చరిత్ర కలిగిన ప్రతిష్టాత్మక జాతీయ సంస్థకు అనేక పదవీ బాధ్యతలు నిర్వహించి, ప్రస్తుతం అధ్యక్షుని గా భారత అమెరికా సంబంధాల బలోపేతం కోసం కృషి చేస్తున్నారు.

వ్యవస్థాపక అధ్యక్షులు మరియు అధ్యక్షులు, అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా (2014&2015):

* నట సమ్రాట్ అక్కినేని ఒక తెలుగు పల్లె నుండి కష్ట జీవులైన రైతు కుటుంబం నుండి అంతర్జాతీయ స్థాయి లో మహోన్నత వ్యక్తిగా, మహా నటుడుగా ఎదిగారు. ఆ స్ఫూర్తిని భావితరాల కందించే సత్సంకల్పంతో 2013 లో ఈ సంస్థను స్థాపించారు. అక్కినేని పట్ల అభిమానాన్ని ఆచరణాత్మకంగా మార్చారు.

అధ్యక్షులు, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) (2011-2013):

* గుర్తింపు లేని అమెరికా విశ్వ విద్యాలయాల్లో చేరిన భారతీయ బాధిత విద్యార్థులకు అండగా నిలిచారు.
* ఎవరైనా దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతే, వారి కుటుంబాలకు సాయంగా నిలబడి- కష్ట కాలంలో మనో స్థైర్యాన్ని అందించారు.
* తెలుగు భాష, సాహిత్య, సంగీత, కళా రంగాల పరిరక్షణకు, పరి వ్యాప్తికి ఎనలేని సేవ చేశారు.
* విశ్వ విద్యాలయ స్థాయి లో యునివర్సిటీ ఆఫ్ టెక్సాస్, ఆస్టిన్ లో తెలుగు భాషను బోధనాంశంగా ప్రవేశపెట్టి యువత చక్కని తెలుగు నేర్చుకునే దిశగా కృషి చేశారు.
* ‘తానా’ అధ్యక్షులుగా పదివేలకు పైగా హాజరైన రసజ్ఞులకు ఓ మరువలేని మధురానుభూతి గా ‘తానా’ మహా సభలను 2013లో ఘనంగా నిర్వహించారు.
* తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయం మరియు యువతరానికి ప్రాధాన్యత మిస్తూ అత్యంత వైభవంగా నిర్వహించిన ఈ 19వ ‘తానా’ మహా సభల అనంతరం దాదాపు 5 లక్షల డాలర్లు (మూడు కోట్ల రూపాయలకు పైగా) ను మిగులు ఆదాయంగా సంస్థకు అందించడం డా.ప్రసాద్ నాయకత్వ పటిమకు ఒక మచ్చు తునక.

అధ్యక్షులు, ఇండియా అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్ (2002):

* గుజరాత్ భూకంపం, ఒరిస్సా తుఫాను సమయంలో మిలియన్ డాలర్లు విరాళాలు సేకరించి అందజేశారు.

చైర్మెన్, సేవా కమిటి, డి.ఎఫ్.డబ్ల్యు. హిందూ టెంపుల్, ఇర్వింగ్, టెక్సాస్ (2000&2001):

* ‘మానవ సేవే మాధవ సేవ’ అనే స్ఫూర్తి తో భక్తిని, భారతీయ సాంస్కృతిక అనురక్తిని మరచిపోతున్న యువతీ యువకులను ప్రోత్సహించి ఆలయ సేవా కార్యక్రమాల్లో భాగస్వాముల్ని చేశారు.

అధ్యక్షులు, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్ (2000):

* నెల నెల తెలుగు వెన్నెల అనే సాహిత్య వేదికకు బీజం వేసి అది ఇప్పటికి కొనసాగే విధంగా చేశారు.
* ఇంకా ఎన్నో సంస్థలకు గౌరవ సలహాదారుగా వ్యవహరించారు.
* అమెరికన్ క్యాన్సర్ సొసైటి, కే.ఈ.ఆర్.ఎ. పబ్లిక్ రేడియో, డాలస్ కన్వెన్షన్ అండ్ విజిటర్స్ బ్యూరో తదితర సంతలకు డా.ప్రసాద్ సలహాదారుగా వ్యవహరించారు.

ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవసరాలకు నిధులు సేకరించారు :

* లక్ష డాల్లర్లతో కృష్ణాజిల్లా విద్యాభివృద్ధి, ఒక లక్ష 16 వేల డాలర్లతో న్యూ యార్క్ డిసాస్టర్ రిలీఫ్ నిధి, 75 వేల డాలర్లతో ఒరిస్సా తుఫాను బాధితుల సహాయ నిధి ఏర్పాటు చేశారు.

వివిధ రంగాల్లో ప్రముఖులైన డా. వెంపటి చిన సత్యం, డా.యం. బాల మురళి కృష్ణ, డా. శోభారాజు, డా. కే.జే. ఏసుదాసు, డా.యస్.పి.బాలు, పి. సుశీల, యస్. జానకి, చిత్ర, మణిశర్మ, దేవి శ్రీ ప్రసాద్, ఆనంద్, సిరివెన్నెల, గొల్లపూడి, సుద్దాల అశోక్ తేజా, అనంత శ్రీరాం, జొన్నవిత్తుల తనికెళ్ళ భరణి, డా.మేడసాని మోహన్, గరికపాటి నరసింహారావు, మాడుగుల నాగ ఫణి శర్మ, వంటి ప్రముఖుల చేత అమెరికా అంతటా, డాలస్ లోను ప్రదర్శనలు ఇప్పించారు. మరిన్ని వివరాలతో కూడిన www.prasadthotakura.com వెబ్ సైట్ ఆయన సామాజిక సేవకు దర్పణం పడుతూ అందరికి మరింత స్ఫూర్తిని కలిగిస్తుంది.